# న్యూస్ ఇండియా తెలుగు

NEWS INDIA TELUGU Telugu daily

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 | సంచిక :151 | ప్రచురణ : హైదరాబాద్ | సోమవారం,13-04-2026 | పేజీలు: 8 | వెల : 3- 00


## రాష్ట్రంలో కాంగ్రెస్ 'దోచుకో-దాచుకో' పథకం నడిపిస్తోంది

సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం అంటూ కేటీఆర్ ఫైర్

తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చీకటి దోస్తీ చేస్తున్నాయంటూ వ్యాఖ్యలు

సింగరేణిలో అవినీతి ఆపకపోతే ప్రతి బొగ్గు గనిపై అగ్గిపుట్టిస్తామని హెచ్చరిక

సింగరేణి కుంభకోణంపై కేంద్రం విచారణ జరపడం లేదని ఆగ్రహం

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 'దోచుకో-దాచుకో' అనే కొత్త పథకాన్ని ప్రారంభించిందని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ అవినీతి, దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్యాతనపల్లి మున్సిపాలిటీకి ఎన్నికైన బీఆర్ఎస్ కౌన్సిలర్ల అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అంతటి భారీ అవినీతిపరుడైన ముఖ్యమంత్రి దేశంలోనే మరొకరు లేరని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు తోడుదొంగల్లా మారి ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని కేటీఆర్ ఆరోపించారు. "సింగరేణిలో వేల కోట్ల రూపాయల దోపిడీ జరుగుతున్నా, 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఉలుకూపలుకూ లేకుండా మౌనంగా ఉంది. దీనిపై సీబీఐ విచారణ జరపాలని కోరినా పట్టించుకోవడం లేదు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని విమర్శించారు. హోంమంత్రి అమిత్ షా తెలంగాణ కాంగ్రెస్ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. కానీ, ఇప్పటివరకు ఆ ఆరోపణలపై ఎందుకు విచారణకు ఆదేశించలేదు? దీన్నిబట్టి కాంగ్రెస్, బీజేపీలు చీకటి దోస్తులని, ఒకరి అవినీతిని మరొకరు కాపాడుకుంటున్నారని స్పష్టమవుతోంది," అని కేటీఆర్ విమర్శించారు. సింగరేణిలో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి అరాచకాలకు పాల్పడుతున్నారని, 'సైట్ విజిటేషన్ సర్టిఫికేట్' అనే కొత్త విధానంతో కాంట్రాక్టర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వేల కోట్ల కుంభకోణంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన వారసత్వ ఉద్యోగాలపై విచారణ జరిపిస్తామని బెదిరించడం కాదని, సృజన్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, అవినీతిని ఆపకపోతే ప్రతి బొగ్గు గనిపైనా అగ్గిపుట్టిస్తామని హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో



బీఆర్ఎస్ 14 స్థానాలు గెలిచినా, మంత్రి వివేక్ ఓటమిని తట్టుకోలేక కౌన్సిలర్లను వేధించారని కేటీఆర్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని, పోలీసులతో భయానక

వాతావరణం సృష్టించారని ఆరోపించారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా లొంగని తమ పార్టీ కౌన్సిలర్లను అభినందించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కేసీఆర్ చెప్పినట్లుగానే కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో తెలంగాణపై భస్మాసుర హస్తం పెట్టిందని కేటీఆర్ అన్నారు. సింగరేణి కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని, రానున్న యూనియన్ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల.. అమ్మాయిలదే హవా!


తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు 2026 విడుదల

ఫస్టియర్‌లో 66.20%, సెకండియర్‌లో 70.58% మంది ఉత్తీర్ణత

ఫలితాల్లో మరోసారి సత్తా చాటిన అమ్మాయిలు

అధికారిక వెబ్‌సైట్లతో పాటు వాట్సాప్ ద్వారా కూడా ఫలితాల వెల్లడి

ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు







లక్షలాది మంది విద్యార్థుల ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు-2026 విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంబంధాల సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఫలితాల్లో ఇంటర్ ఫస్టియర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్‌లో 70.58 శాతం మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో అమ్మాయిలే పైచేయి సాధించి తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,495 పరీక్షా కేంద్రాల్లో సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. అనంతరం మార్చి 15 నుంచి ఏప్రిల్ 1వ తేదీ మధ్య 20 కేంద్రాల్లో సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను రికార్డు సమయంలో పూర్తి చేసి, వేగంగా ఫలితాలను సిద్ధం చేశారు.

**వెబ్‌సైట్లు, వాట్సాప్‌లోనూ ఫలితాలు**

విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా తెలుసుకునేందుకు ఇంటర్ బోర్డు పలు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. అధికారిక వెబ్‌సైట్లయిన `tgbie.cgg.gov.in`, `results.cgg.gov.in`లను సందర్శించి, తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది ప్రత్యేకంగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే సౌకర్యాన్ని కల్పించారు. -8096958096- నంబర్‌కు వాట్సాప్‌లో 'ఎఱ' అని మెసేజ్ పంపి, సూచనలను అనుసరించి హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేస్తే వెంటనే ఫలితాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అక్కడే మార్కుల షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే వీలుంది.

**మే నెలలో సప్లిమెంటరీ పరీక్షలు**

వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నారు. వీటి ఫలితాలను కూడా అదే నెల చివరికల్లా ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

## ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయండి



సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న ఎత్తిపోతల పథకాలు ఖరీఫ్ 2026 నాటికి పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోనీ తన కార్యాలయంలో సూర్యాపేట జిల్లా నీటిపారుదల అధికారులతో మంత్రి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి హుజర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని ఎత్తిపోతల పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం జవహర్ జనపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటి ప్రధాన పథకాల స్థితిగతులను పరిశీలించారు. 53,000 ఎకరాలకు సాగునీరు స్థిరీకరణ లక్ష్యంతో రూ. 1,642 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించారు.

**ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలి..**

అలాగే రూ. 292 కోట్ల వ్యయంతో 10,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉద్దేశించిన జవహర్ జనపహాడ్ బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిపై కూడా వివరాలు తెలుసుకున్నారు. తన స్వస్థల నియోజకవర్గమైన హుజూర్‌నగర్‌లో 2,041 ఎకరాలకు సాగునీరు అందించనున్న బెట్టే తండా ఎత్తిపోతల పథకంతో పాటు 3,200 ఎకరాలకు సాగునీరు అందించనున్న నక్కగూడెం ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న లిఫ్ట్ పథకాలను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 4,460 ఎకరాలు సేద్యంలోకి రానున్న రెడ్లకుంట ఎత్తిపోతల పథకం 5,000 ఎకరాలకు సాగునీరు అందించనున్న రాజీవ్ శాంతినగర్‌లోని రాజీవ్ ఎత్తిపోతల పథకంతో పాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నడిగూడెంలో 3,500 ఎకరాలకు నీరు అందించేందుకు గాను చేపట్టిన ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు.

**నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి..**

ఈ ఎత్తిపోతల పథకాలన్నింటికీ ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలు సమయానికి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు . హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నమన్నారు. ఈ భవనాల రూపకల్పన, నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్‌డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు



రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం కొత్తగూడ, గంగారం మండలాల్లో మంత్రి సీతక్క సుడిగాలి పర్యటన పర్యటించి కొత్తగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. బత్తులపల్లి, గోపాలపురం గ్రామాల్లో విలేజ్ ఆర్గనైజేషన్ (వీవో) భవనాల నిర్మాణానికి భూమిపూజలు చేసి, పలు గ్రామాలల్లో ప్రారంభించారు. అనంతరం తాటి వారి ఏంపల్లి, చింత గూడెం మాజీ జడ్పీటీసీ ఈసం రమ సురేష్ కుమార్తె, ముస్మి గ్రామంలోని కొత్తగూడ, గంగారం మండలాల ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు బానోత్ వినోద్‌ల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. దళారులపై ఆధారపడకుండా, నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి లాభం పొందాలి" అని సూచించారు. "ఏజెన్సీ ప్రాంతాల్లోని

- మిగతా 2లో...

## విద్యుత్ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. డిప్యూటీ సీఎం భట్టి కీలక హామీ



విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులతో కమిటీ వేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఆదివారం ఉదయం హైదరాబాదులోని ప్రజాభవన్ లో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు వారి సమస్యలపై డిప్యూటీ సీఎంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు విద్యుత్ డిస్కములను ప్రైవేటు పరం చేస్తారన్న ప్రచారం జరుగుతుందని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ సంస్థలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలని, అసత్య ప్రచారాలను ఖండించాలని సూచించారు. ఇంధన శాఖ దీర్ఘకాలం కొనసాగాలని అందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. విద్యుత్ సంస్థలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉద్యోగుల జేఏసీ, అధికారులపై ఉందని తెలిపారు. డయల్ 1912 కు వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కారం చేసి మెరుగైన సేవలకు విద్యుత్ సంస్థలు చిరునామాగా నిలవాలని డిప్యూటీ సీఎం అన్నారు. ఉద్యోగుల సమస్యలు ఇతర అంశాలు విని పరిష్కరించేందుకు ఉద్యోగ సంఘాలకు ప్రతి నెల ఒక గంట పాటు సమయం ఇచ్చేలా విద్యుత్ సంస్థల ఉన్నత అధికారులను ఆదేశిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. మూడో డిస్కం ఏర్పాటు ఉద్యోగుల సర్దుబాటు, 2026 పీఆర్సీ, 2004 వరకు నియామకమైన వారికి పాత పెన్షన్ స్కీమ్ అమలు, రెగ్యులర్ ప్రమోషన్స్, రిక్రూట్మెంట్స్, ఆర్టిజన్ సమస్యలపై

- మిగతా 2లో...

## కేసు టేకప్ చేయాలా.. డబ్బు, మందు బాటిళ్లు పంపించు.. మీర్‌పేట్ ఎస్సై నిర్వాకం




**హైదరాబాద్** : కేసు పరిష్కారం కావాలా వద్దా.. అయితే ముందు మందు బాటిళ్లు పంపించు.. ఆ తర్వాత డబ్బు అరేంజ్ చెయ్.. ఇవి ఆ ఎస్సై బాధితులతో ఆడే బేరసారాలు. డిమాండ్ చేసినంత ఇవ్వకుంటే కేసును నీరుగార్చడం, ఆలస్యం చేయడం.. అవసరమైతే ఫిర్యాదు చేసినవాళ్లనే ఇబ్బందులకు గురిచేయడం రండారెడ్డి జిల్లా మీర్?పేట్ ఎస్సై స్పెషల్. విసుగు చెందిన బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో సస్పెన్షన్ కు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మీర్ పేట్ పరిధిలోని లెనిన్ నగర్ లో తన స్థలాన్ని కబ్జా చేశారని తిరుపతయ్య అనే వ్యక్తి కంప్లైంట్ ఇచ్చాడు. ఎస్సై నాగభూషణం బాధితునికి న్యాయం చేయకపోగా.. తననే డబ్బులు డిమాండ్ చేస్తూ మద్యం బాటిల్ పంపించాలంటూ వేధించాడు. మీర్?పేట్ సీఐ శంకర్ నాయక్ బాటలోనే ఎస్సైలు నడుస్తున్నారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై నాగభూషణంపై అధికారులు చర్యలు చేపట్టారు. ఎ. జ. సజ్జనార్ ఆదేశాల మేరకు ఎస్సై నాగభూషణాన్ని ఆదివారం (2026 ఏప్రిల్ 12) హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించేందుకు శంషాబాద్ డీసీపీ రాజేష్ కు రెండు రోజుల గడువు విధిస్తూ, సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నివేదిక అందిన తర్వాత ఎస్సైపై తగిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.

## గుడ్ న్యూస్: ఉప్పల్ స్టేడియం ముందు క్యూ లైన్‌లకు ఫుల్ స్టాప్.. ఇక నుంచి డిజిటల్ టికెట్ల ద్వారా అనుమతి




**హైదరాబాద్** : పోలీసు శాఖ, క్రికెట్ అసోసియేషన్ కలిసి ప్రేక్షకులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఉప్పల్ స్టేడియం ముందు ఇక నుంచి లైన్లలో నిలుచునే అవసరం లేకుండా డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టారు. 2026 ఏప్రిల్ 13 (సోమవారం) నుంచి జరగబోయే మ్యాచ్ లకు ఇక నుంచి డిజిటల్ టికెట్ల ద్వారానే అనుమతించనున్నట్లు తెలిపారు. డిజిటల్ టికెట్ల విధానానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

డిజిటల్ టికెట్ల విషయంలో పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్ స్టేడియం)లో జరుగనున్న మ్యాచ్ లన్నీ డిజిటల్ టికెట్లు ద్వారానే అనుమతించాలని నిర్ణయించారు. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) మ్యాచ్‌ల సమయంలో ప్రేక్షకుల రద్దీ, తోపులాటలు, టికెట్ వెరిఫికేషన్ ఆలస్యం వంటి సమస్యలు ఎదురవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ముఖ్యంగా స్టేడియం గేట్ల వద్ద టికెట్ చెకింగ్ సమయంలో ఏర్పడే గందరగోళాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిజికల్ టికెట్ల కారణంగా ప్రేక్షకులు ఎక్కువ సేపు క్యూ లైన్లలో వెయిట్ చేయడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో పోలీసు శాఖ, క్రికెట్ అసోసియేషన్ కలిసి డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

కొత్తగా అమలు చేయనున్న ఈ విధానంలో ప్రేక్షకులు మొబైల్ ఫోన్‌లోనే టికెట్‌ను చూపించి స్టేడియంలోకి ప్రవేశించవచ్చు. లైవ్ ఞ= కోడ్ స్కానింగ్ ద్వారా ప్రవేశాన్ని వేగవంతం చేయనున్నారు. దీనివల్ల గేట్ల వద్ద క్యూలు తగ్గడమే కాకుండా, సెక్యూరిటీ చెకింగ్ కూడా సులభంగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒకే నెంబర్ నుంచి ఎక్కువ టికెట్లు బుక్ చేస్తే 5 గంటలు ముందుగానే తమ ఫ్రెండ్స్ కి షేర్ చేయాలి లేని యడల ఆ టికెట్ స్కాన్ అవ్వదని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

## అసలే గ్యాస్ కొరత.. అందులో ఈ ప్రమాదం ఒకటి.. సంగారెడ్డిలో పేలిన సిలిండర్



**హైదరాబాద్** : గ్యాస్ కొరతతో జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. సిలిండర్ ఉన్న వాళ్లు గ్యాస్ అయిపోతే ఏంటి పరిస్థితి పొదుపుగా వాడుకుంటున్న సందర్భం. ముందు జాగ్రత్తలో భాగంగా రైస్ తో పాటు కొన్ని వంటకాలను ఎలక్ట్రిక్ కుక్కర్, ఇండక్షన్స్ స్టవ్స్ వాడుకుంటున్నారు జనాలు. ఇలాంటి పరిస్థితుల్లో సంగారెడ్డి టౌన్ లో సిలిండర్ పేలడం కలకలం రేపింది.

2026 ఏప్రిల్ 12న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో సంగమేశ్, మల్లమ్మ, బిందు, చిన్న లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ పేలినపుడు ఒక బాంబు పేలినంత శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్కసారిగా పేలడంతో ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపడ్డాయని తెలిపారు. అదే విధంగా ఇంటి మీద ఉన్న నీళ్ల ట్యాంకులు కూలిపడ్డాయి. గోడలు కూలాయి. ఒక్కసారిగా వచ్చిన మంటలతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని స్థానికులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ వాడుతున్న క్రమంలో జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు పోలీసులు. వంట పూర్తయ్యాక గ్యాస్ ఆపేయడంతో పాటు.. గ్యాస్ సరఫారా కూడా ఆపేయాల్సిందిగా చెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గ్యాస్ సేవ్ చేసుకోవాలని.. అందుకోసం లో ఫ్లేమ్ లోనే వంటలు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఫ్రైలకు దూరంగా ఉండటమే బెటర్ అంటున్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో విషాదం.. రెండు సబ్జెక్టుల్లో తప్పడంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య




**హైదరాబాద్** : ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. మంచి మార్కులు వచ్చిన విద్యార్థులు ఆనందంలో మునిగి తేలుతున్న వేళ.. ఫెయిల్ అయ్యాననే మనస్థాపంతో ఆదిలాబాద్ జిల్లాలో విద్యార్థిని సూసైడ్ చేసుకోవడం విషాదాన్ని నింపింది. ఉట్నూర్ మండలం దంతనపల్లికి చెందిన జిల్లపెల్లి సౌజన్య (17 ) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

జిల్లపెల్లి సౌజన్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యింది. పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకుంది. కూతురు చనిపోవడంతో దల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఫెయిల్ అయితే మళ్లీ రాసేదానివి.. ఎందుకింత పని చేశావమ్మా.. అంటూ బోరున విలపిస్తున్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు

- మొదటి పేజి తరువాయి

రైతులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కొనుగోలు కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని అన్నారు.

**అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలి**

గ్రామీణ మహిళా సంఘాలు బలపడితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తోంది. వీవో భవనాలు మహిళా సంఘాల కార్యకలాపాలకు కేంద్రాలుగా మారతాయి" అని ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత. గ్రామ స్థాయిలోనే అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.

**అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలి**

ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సూచించారు.ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగునీరు సమృద్ధిగా తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి" అని గ్రామాల నుంచి మండల కేంద్రాల దాకా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. బస్ స్టాండ్‌లు, మార్కెట్ ప్రాంతాలు, ప్రధాన రహదారుల వద్ద తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలి" అని కూలీలు, రైతులు, ప్రయాణికులు వంటి వారు ఎండల్లో ఎక్కువగా ఇబ్బందులు పడతారు. అలాంటి వారికి చలివేంద్రాలు ఉపశమనం కలిగించేలా ఉండాలి ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ఎండల ప్రభావం తగ్గించే చర్యల్లో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలి అని ఆదేశించారు.

నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలి.. స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి చలివేంద్రాల ఏర్పాటు, నిర్వహణలో భాగస్వామ్యం కావాలి అని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. అనంతరం ప్రజల సంతోషాల్లో భాగస్వామ్యం కావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ, గంగారం మండలాల్ల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, జిల్లా జనరల్ సెక్రటరీ బానోత్ రూపుసింగ్, అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ పుల్సామ్ పుష్పలత శ్రీనివాస్, ఎంపీపీ బానోత్ విజయ, సువర్ణపాక సరోజన జగ్గారావు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌లు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. డిప్యూటీ సీఎం భట్టి కీలక హామీ

- మొదటి పేజి తరువాయి

విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిప్యూటీ సీఎంకు వినతి పత్రాన్ని సమర్పించింది. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు, కో కన్వీనర్ బీసీ రెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, సదానందం, స్వామి, రమేష్, అశోక్, సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, దయానంద్, శివశంకర్, జనప్రియ, మల్లయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# 16 ఏళ్లకే అక్క లతా మంగేష్కర్ పీఏతో ప్రేమ పెళ్లి... ఆశా భోంస్లే జీవితంలో ఏం జరిగింది?

- 16 ఏళ్లకే ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆశా భోంస్లే
- ఈ వివాహంతో సోదరి లతా మంగేష్కర్‌తో తీవ్ర విభేదాలు
- మొదటి భర్తకు విడాకులిచ్చి, ఆర్.డి. బర్మన్‌ను పెళ్లాడిన ఆశా
- నిబంధనలను ధిక్కరించి సొంత మార్గాన్ని ఎంచుకున్న గాయని
- ప్రేమ, కుటుంబ కలహాలతో నాటకీయంగా సాగిన ఆమె జీవితం



**హైదరాబాద్** : భారత సినీ సంగీత ప్రపంచంలో తన గాత్రంతో చెరగని ముద్ర వేసిన లెజెండరీ గాయని ఆశా భోంస్లే. "పర్దే మే రెహ్నే దో", "చురా లియా హై తుమ్నే" వంటి ఎన్నో అద్భుత గీతాలతో సంగీత ప్రియుల హృదయాల్లో ఆమె సుస్థిర స్థానం సంపాదించారు. అయితే, ఆమె పాట ఎంత మధురమో, ఆమె వ్యక్తిగత జీవితం అంత నాటకీయం. ప్రేమ, తిరుగుబాటు, కుటుంబ కలహాలు, వియోగం వంటి ఎన్నో ఎత్తుపల్లాలతో ఆమె జీవితం ఓ సినిమా కథను తలపిస్తుంది. చిన్నతనం నుంచే నిబంధనలను పాటించడం కంటే, తన మనసుకు నచ్చిందే చేయడం ఆశా భోంస్లే నైజం.కేవలం 16 ఏళ్ల వయసులో ఆమె తీసుకున్న ఓ సాహసోపేత నిర్ణయం కుటుంబంలో పెను తుఫాను సృష్టించింది. తన సోదరి, గానకోకిల లతా మంగేష్కర్ వద్ద సెక్రటరీగా పనిచేస్తున్న 31 ఏళ్ల గణపత్‌రావ్ భోస్లేతో ఆమె ప్రేమలో పడ్డారు. లతా ఇంటికి గణపత్‌రావ్ తరచూ వస్తుండటంతో వారి మధ్య పరిచయం పెరిగి, అది ప్రేమగా మారింది. చివరికి వారు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

అయితే, ఈ సంబంధాన్ని ఆమె కుటుంబం, ముఖ్యంగా లతా మంగేష్కర్ తీవ్రంగా వ్యతిరేకించారు. కుటుంబ సభ్యుల అభీష్టానికి వ్యతిరేకంగా ఆశా భోంస్లే, గణపత్‌రావ్‌ను వివాహం చేసుకున్నారు. ఈ నిర్ణయంతో సోదరీమణుల మధ్య తీవ్ర అగాధం ఏర్పడింది. చాలా కాలం పాటు వారిద్దరూ మాట్లాడుకోలేదు. కుటుంబానికి దూరమై, ఒంటరిగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఆశా, ఆ సమయంలో తీవ్రమైన ఒంటరితనాన్ని, భావోద్వేగ సవాళ్లను ఎదుర్కొన్నారు.ఆశా, గణపత్‌రావ్ దంపతులకు ముగ్గురు పిల్లలు జన్మించారు. కానీ వారి వైవాహిక జీవితం సజావుగా సాగలేదు. కాలక్రమేణా వారి బంధం బీటలు వారింది. చివరికి వారు విడాకులు తీసుకుని విడిపోయారు. ఇది ఆమె జీవితంలో మరో కష్టమైన దశ అయినప్పటికీ, కొత్త అధ్యాయానికి నాంది పలికింది.

ఆ తర్వాత, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.డి. బర్మన్‌తో ఆమెకు సంగీతం ద్వారా ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. 1980లో వారిద్దరూ వివాహం చేసుకున్నారు. ఆ సమయానికి ఆశా వయసు ఆర్.డి. బర్మన్ కంటే ఆరేళ్లు ఎక్కువ. అంతేకాకుండా, బర్మన్‌కు ఇదివరకే వివాహం జరగడం, ఆయన కుటుంబం మొదట ఈ సంబంధాన్ని వ్యతిరేకించడం వంటి అడ్డంకులు ఎదురయ్యాయి. అయినప్పటికీ, వారిద్దరూ ఒక్కటయ్యారు. వారిద్దరి కాంబినేషన్‌లో ఎన్నో అజరామరమైన గీతాలు పుట్టాయి.

కొంతకాలం తర్వాత ఆర్.డి. బర్మన్‌తోనూ ఆమె విడిగా ఉన్నప్పటికీ, వారి మధ్య అనుబంధం చివరి వరకు కొనసాగింది. కష్టాలను ఎదుర్కొని నిలబడటం, సొంత నిర్ణయాలకు కట్టుబడటం, ప్రేమ కోసం పోరాడటం.. ఇవన్నీ ఆశా భోంస్లే జీవితాన్ని నిర్వచించాయి. ఆమె స్వరంలోని గాంభీర్యం వెనుక, ఆమె జీవితంలోని ఎన్నో అనుభవాలు, పోరాటాలు దాగి ఉన్నాయి.

# చలివేంద్రం ప్రారంభోత్సవం



**న్యూస్ ఇండియా హనుమకొండ ప్రతినిధి :**ఈరోజు లెజెండ్రీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన చలివేంద్ర ప్రారంభించడానికి విచ్చేసిన లెజెండ్రి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ మరియు జనరల్ సెక్రెటరీ హర్షం సదానందం జుఇగ్నౌజ పత్తి ప్రభాకర్ జనూ కటకం రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షులు మరియు జనరల్ సెక్రెటరీ వేసవికాలంలో ఎండలో వాకింగ్ రన్నింగ్ చేస్తున్న క్రీడాకారులకు చల్లని నీటిపాళ్యాలను అందించాలని మా యొక్క లెజెండ్రీ వాకర్ అసోసియేషన్ నిర్ణయం తీసుకొని ఈ యొక్క చలివేంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లెజెండ్రీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రాము ప్రొఫెసర్ సురేందర్ తిరుపతి. సుధాకర్ వెంకన్న రమేష్ భైరపాక ప్రశాంత్ పస్తం అనిల్ తిరుపతి తుపాకుల రవి ముక్కెర రమేష్ దిలీప్ రాము రామ్ నారాయణ సాయి చందు కిరణ్ కర్ణాకర్ నరేందర్ సుమన్ వేణు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి



**న్యూస్ఇండియా తెలుగు దినపత్రిక పెద్ద వంగర ప్రతినిధి గుండెపుడి చైతన్య శర్మ** పెద్దవంగర అవతాపురం గ్రామంలో గాదరాజ సత్తయ్య మల్లమ్మ గార్ల కుమార్తె రమ్య– రాజు గార్ల వివాహంలో అవుతాపురం వధువు సగృహం నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు..

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముధసాని సురేష్ మహబూబాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర సంకపల్లి రవీందర్ రెడ్డి గారు మండల ఇన్చార్జి విజయపాల్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన రవి మరియు మూడవ వార్డ్ మెంబర్ బొమ్మల పైన రవలి రవి మహిళా అధ్యక్షురాలు బొమ్మరబోయిన రేణుక ఉప సర్పంచ్ గద్దల పరమేశ్వర్ మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పెద్ద స్వామి ఫైన్ మాన్ కమిటీ సభ్యులు గద్దల అశోక్ మరియు చలి దండి వీరేష్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల సుధాకర్ ఆరవ వార్డ్ మెంబర్ కోట రవి మరియు వేముల వెంకటాద్రి మరియు తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఆయా కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. శుభకార్యాలలో పాల్గొని నూతన దంపతులు మరియు కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, వారి భవిష్యత్తు సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు

## వనిత పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు అయిలయ్య



**న్యూస్ఇండియా తెలుగు దినపత్రిక పెద్ద వంగర ప్రతినిధి గుండెపుడి చైతన్య శర్మ:**పెద్దవంగర మండలం ఆర్కె గ్రామ పంచాయితీ పరిధిలో బానోత్ రాంసింగ్ మాజీ వార్డు సభ్యులు గారి కోడలు వనిత మరణించగా వారి పార్థివదేహాన్నికీ పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు. అయిలయ్య పాల్గొనవారు పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, తొర్రూర్ మార్కెట్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, స్థానిక సర్పంచ్ బానోతు యమునరాకేష్,గ్రామ పార్టీ అధ్యక్షడు అంగోత్ సిత్య నాయక్,మాజీ ఎంపీటీసీ పసులేటి వెంకటరామయ్య,బొమ్మకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్,మండల నాయకులు పొడిశెట్టి సమ్మయ్య,గిరగాని రవి,గ్రామ పార్టీ కార్యదర్శి బానోతు సొమ్మన్న,ఉపసర్పంచ్ జాటోతు.గోపాల్ వార్డు సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర కాలనీలో అక్రమ నిర్మాణం!:....

- అనుమతులకు మించి-సెట్ బ్యాక్ లు లేకుండా...!:
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు!:
- జోనల్ కమిషనర్ సాబ్ జెర దేకో!:

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 (న్యూస్ ఇండియా ప్రతినిధి)** దుండిగల్: గండి మైసమ్మ సర్కిల్ డి. పోచంపల్లి పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఓ నిర్మాణదారుడు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నాడు.ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా, అనుమతికి మించి అదనపు అంతస్థుల నిర్మాణం చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఓ వైపు ప్రతీ నిర్మాణదారుడు నిబంధనలు పాటించి నిర్మాణం చేపట్టాలని ఉన్నతాధికారులు పేర్కొంటున్నా క్షేత్ర స్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వ అదాయానికి గండి కొడుతూ కింది స్థాయి సిబ్బంది, అధికారులు జేబులు నింపుకుంటున్నారని స్థానిక ప్రజలు బాహటంగా చర్చించుకుంటున్నారు!

వేటు పడినా తీరు మారదా?:అవినీతికి పాల్పడుతున్నారనే , ఆధారాలు దొరకడంతో టౌన్ ప్లానింగ్ అధికారిపై వేటు వేసి అవినీతి అభియోగంపై కింది స్థాయి సిబ్బందిని ఇతర శాఖల్లోకి బదిలీ చేశారు. దీంతో ఇక దుండిగల్ సర్కిల్ లో అధికారులు, సిబ్బంది కొంతమేరకైనా పారదర్శకంగా పని చేస్తారని ఆశించినా నూతనంగా బాధ్యతలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్ మెన్ లు సైతం తమ దారి రహదారే అన్నట్టుగా అక్రమ నిర్మాణాలకు అండగా వుంటున్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, ఉన్నతధికారులు స్పందించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని అధికారులు, సిబ్బందిపై ఓ కన్నేసి ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.




## పరీక్షల్లో ఆశించిన ఫలితాలు రాకపోతే విద్యార్థులు నిరాశ చెందవద్దు ---గార్ల బయ్యారం సీఐ రవీందర్.



**న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 12. మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..** ఇంటర్మీడియట్ ఫలితాల విడుదల నేపథ్యంలో విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని గార్ల బయ్యారం సీఐ ఎల్. రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు .ఫలితాలు ఆశించిన రీతిలో రానంత మాత్రాన నిరాశకు లోనై ప్రాణాలు తీసుకోవడం వంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం అంటే జీవితంలో ఓడిపోవడం కాదు.అది మన తప్పులను సరిదిద్దుకుని మరోసారి మెరుగ్గా ప్రయత్నించడానికి లభించిన అవకాశం అని పేర్కొన్నారు. ఒకసారి విఫలమైతే పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల కన్నతల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగల్చవద్దని ఆయన కోరారు. మార్కుల కంటే ప్రాణం అత్యంత విలువైనదని,ఏదైనా సమస్య ఉంటే తల్లిదండ్రులతో,ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు.

తల్లిదండ్రులకు విజ్ఞప్తి


పిల్లలపై మార్కుల ఒత్తిడి పెంచకుండా, అపజయం ఎదురైనప్పుడు వారికి అండగా నిలబడాలని తల్లిదండ్రులకు సూచించారు.ధైర్యం చెప్పి వారిని భవిష్యత్తుకు సిద్ధం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సీఐ రవీందర్ స్పష్టం చేశారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నిమ్మల అఖిల్ యాదవ్.

**న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 12. మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.....**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమావేశంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ సమక్షంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నిమ్మల అఖిల్ యాదవ్ ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గంలో నుండి అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,యువ నాయకులు, బయ్యారం,గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మండ నాగరాజు,అందనల రాజీవ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన బీసీ నాయకులు



**న్యూస్ ఇండియా కామారెడ్డి జిల్లా ప్రతినిధి: యాదగిరి:**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి పలువురు బీసీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, మండల కేంద్రానికి చెందిన కుమ్మరి యాదగిరి, బీసీ సంఘం ఉపాధ్యక్షులు నీలకంటి సంతోష్, జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడు చాకలి అశోక్ రాజ్, బీసీ సంఘం సభ్యులు నవీన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైందవ ధర్మ జాగరణ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ....



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 (న్యూస్ ఇండియా ప్రతినిధి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని మల్లారెడ్డి నగర్ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద నేడు మజ్జిగ పంపిణీ చేశారు, ద్వారక నగర్ మాజీ అధ్యక్షులు జానకిరామయ్య మజ్జిగ దాత, ఈ మండుటెండల్లో ప్రజల గురించి ఆలోచించి తన మంచి మనసుతో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద అటు ఇటు వెళ్లే రోడ్లపై ఉన్నటువంటి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు తను మాట్లాడుతూ ఈ మండుటెండల్లో ప్రజల దాహం తీరాలని మజ్జిగ పంపించేశాను అన్నారు, ఈ కార్యక్రమంలో ఆరంగి శ్రీనివాస్, ( ఎర్ర శీను), దంపబోయిన శ్రీనివాస్, ఓంకార్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సికిందర్, మల్లారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ వై పద్మగిరి, శివరాజు, మల్లారెడ్డి కాలనీ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, కృష్ణారెడ్డి, పాలవలస రవికుమార్, రంజాన్, వేణుగోపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## డా!! బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ పునః ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి..



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 ( న్యూస్ ఇండియా ప్రతినిధి )**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు. ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా ఉండాలి. సమాజంలో ఉన్న వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరవలేము. గాంధీ నగర్‌లో ఈ విగ్రహ ఆవిష్కరణ జరగడం ఎంతో గర్వకారణం. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం కట్టుబడి ఉంటుంది” అని కోలన్ హనుమంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో దళిత సంఘాల నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నియోజకవర్గం సాధనే లక్ష్యంగా అఖిలపక్ష నేతలతో జేపసి రౌండ్ టేబుల్ సమావేశం



**న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 12 మహబూబాబాద్ జిల్లా బయ్యారం:....** బయ్యారం నియోజకవర్గ సాధనే లక్ష్యంగా బయ్యారం లో ఏర్పాటైన జేఏసి గత మూడు నెలలుగా వివిధ రూపాల్లో నియోజకవర్గం సాధనే లక్ష్యంగా ముందుకెళుతోంది. బయ్యారం మండలం లోని జర్నలిస్టులు సామాజిక కార్యకర్తలచే ఏర్పడిన నియోజకవర్గ సాధన కమిటి జెఏసి ఈ సందర్భంగా మరో అడుగు ముందుకేసింది.

నియోజకవర్గం సాధనే లక్ష్యంగా బయ్యారం లో నేడు అఖిలపక్ష నేతలతో భేటీ అయింది. నియోజకవర్గ సాధనలో రాజకీయనేతలను భాగస్వామ్యం చేస్తూ నియోజకవర్గ సాధనే లక్ష్యంగా ప్రత్యక్ష పోరులో పాల్గొనాలని ఆహ్వానించింది.

బయ్యారం మండలం లోని అన్నీ రాజకీయపార్టీల ముఖ్యనేతలు నేడు స్థానిక రామాలయం ఫంక్షన్ హాల్లో జె ఏసి ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై తమవిలువైన అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ తమ పూర్తి మద్దతును తెలుపారు. తదుపరి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తూ సత్వరమే చేయవలసిన కార్యక్రమాలను రూపొందించారు. ఈ కీలక సమావేశం లో పూర్తిగా గిరిజన జనాభా కలిగిన కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల షెడ్యూల్ మండలాలను కలిపి ఒక గిరిజన నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ తో అఖిలపక్ష నేతలు తమ ఏకాభిప్రాయాన్నితీర్మానించారు.

ఈ సమావేశం లో ఆంగోత్ బిందు ( మాజీ జడ్పి చైర్ పర్సన్),గటచిని ఐలయ్య ( న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి), మూలమధుకర్ రెడ్డి ( కాంగ్రెస్ పార్టీజిల్లా కార్యదర్శి),

మురళీ నాయక్ (బి.ఆర్.ఎస్ మండలకార్యదర్శి), ముల్కూరి జగ్గన్న (మాస్ లైన్ జిల్లానాయకులు), నంబూరి మధు (సి.పి.యం మండల కార్యదర్శి), బిల్లకంటి సూర్యం ( మాస్ లైన్ మండల కార్యదర్శి), కళింగరెడ్డి (సిపిఐ నాయకులు) తుమ్మల శ్రీనివాసరావు (భాజపా మండల కార్యదర్శి), తగిర నిర్మలా రెడ్డి ( మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు), నెమలిభిక్షపతి ( యం ఆర్ పి.యస్.)ఏపూరి వీరభద్రం (ఐ.యఫ్.టి.యు), బస్వ వెంకన్న (రిటైర్డ్ టీచర్), సంకు సత్తిరెడ్డి (రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్) అంగిరేకుల నాగేశ్వరరావు( వార్డ్ మెంబర్) వల్లాల వెంకన్న (సి. ఐ. టి. యు.)కొత్త వినయ్ బాబు(బి. సి.సంఘం),మరియు జెఏసి చైర్మన్ బాణోత్ చందర్ నాయక్, కన్వీనర్ వర్స ప్రకాశ్ దొర, సభ్యులు మద్దినేని గుట్టయ్య, కొమిరె సాకీ, మహ్మద్ సుభాన్, తమ్మిశెట్టి రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 12** మహనీయుల జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌లి నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం గారు విచ్చేసి క్రీడాకారులను ముఖాముఖి పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

అదేవిధంగా మహనీయుల స్ఫూర్తిని ప్రతి ఒక్క విద్యార్థి పునికి పుచ్చుకోనీ వారి ఆశయ సాధన లో నడవాలని మరియు అదే విధంగా చదువుతోపాటు ప్రతి విద్యార్థి మానసికంగా శారీరకంగా ఉత్సాహంగా ఉండాలంటే క్రీడల్లో కూడా రాణించాలని చెప్పడం జరిగింది. మొదటి రోజు మ్యాచ్లో భాగంగా బీటెక్ విద్యార్థులు వర్సెస్ ఇంటిగ్రేటెడ్ విద్యార్థుల మధ్య మ్యాచ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొచ్చు తిరుపతి మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్ మాదిగ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ యూనివర్సిటీ అధ్యక్షులు రాణా ప్రతాప్ మాదిగ ఖఖ అధికార ప్రతినిధి అద్దూరి గణేష్ మాదిగ తిలక్, సూర్య ,పార్థసారధి మరియు తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపూర్ ఏపీఎల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్



**న్యూస్ ఇండియా శ్రీరంగాపూర్ :**శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ఏ పి ఎల్ క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరగౌని భారతి ఎల్ల గౌడ్ ఉప సర్పంచ్ సామెల్ వార్డు మెంబర్స్ చింతలయ్య అశోక్ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు క్రికెట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళం అందించిన దాతలు



**న్యూస్ ఇండియా శ్రీరంగాపూర్ :**శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం రోజున పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ ఎరుకలి కులస్తులు దైవ భక్తితో విరాళం అందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు . కాబట్టి పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు

1) ఎరుకలి బాలయ్య వారి కుమారులు 5000 రూపాయలు
2) ఎరుకలి మషన్న వారి కుమారులు ఐదువేల రూపాయలు
3) ఎరుకలి ముత్తన్న వారి కుమారులు 5000 రూపాయలు
4) ఎరుకలి లక్ష్మన్న వారి కుమారులు 5వేల రూపాయలు

గ్రామ పెద్దలకు దేవాలయ మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , గ్రామ సర్పంచ్ భారతి ఎల్లా గౌడు మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు రామచంద్రయ్య ఎరుకల నరసింహా పెద్ద హనుమంతు ఎరుకలి రఘు ఎరుకలి ముత్యాలు నరసింహ ఎరుకలి వెంకటయ్య ఎరుకలి గొడ్డయ్య సాకలి కృష్ణయ్య బుక్క ఆనంద్ కుమ్మరి దశరథ కుమ్మరి సాయన్న తెలుగు మన్యం రాము గౌడ్ సుగ్రీవుడు జానకి రాములు కుమ్మరి బాలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,

**ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టును పరామర్శించిన :: డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్**



**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక ఏప్రిల్ 13 (మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని సీనియర్ జర్నలిస్టు బిఆర్కె న్యూస్ ప్రతినిధి దురుసోజు వీరాంజనేయులు, ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు ఆయనను ఆదివారం తొర్రూరు పట్టణంలో వీరాంజనేయులు స్వగృహంలో మహబూబాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, పరమశించి ప్రమాదానికి గల కారణాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,

మహబూబాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, ఎస్పీ డాక్టర్ శబరీష్, గార్లు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం పై ప్రత్యేక చర్యలు తీసుకొని మండల వారీగా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు, వార్తల సేకరణలో వివిధ ప్రదేశాలకు వెళ్ళు సమయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వెళ్లి వచ్చే క్రమంలో టూవీలర్ వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్లో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, తగిన జాగ్రత్తలు వహించాలని, వేసవి కాలంలో ఆరోగ్య నియమాలు పాటించాలని ఆయన కోరారు,

డిపిఆర్ఓ వెంట జర్నలిస్టులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, కొండ సతీష్, పోల్ రాజు, బజ్జూరి వాసు, కందికొండ కుమార్, పి.బిక్షపతి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కెర్చుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించినారు.

**హాజరైన అతిరథులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**







**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక ఏప్రిల్ 13** కెర్చుపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి విగ్రహావిష్కరణ ఘనంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినారు.


ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి విగ్రహావిష్కరణ చేసినారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేశం, కురుమ సంఘం అధ్యక్షులు బర్మ బుచ్చయ్య, పెద్ద కురుమ దయ్యాల యాదయ్య,చిన్నం శ్రీరాములు షెల్పోజి, మరియు కురుమ సంఘం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామ పెద్దలు వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొని విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించినారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాలు అమ్మవారికి ఏర్పాటు చేసినారు.

ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య బోనగిరి ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేశం నీ సాధారణంగా సర్పంచ్ మంజుల ఆహ్వానించి అమ్మవారి దగ్గర కొబ్బరికాయ కొట్టించినారు, ఈ కార్యక్రమం విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేశం తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు రేసు బుచ్చిరెడ్డి జక్క జంగారెడ్డి చెరుకు శివయ్య ఎక్స్ ఎంపీపీ నూతి రమేష్ మాజీ డి సి సి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,గరిస రవి, మామిడి సత్తిరెడ్డి,ఐటి పాముల రవీందర్,వెల్వర్తి అభివృద్ధి ప్రదాత రమణ సార్, అనిత నర్సింగ్ బత్తిని సహదేవ్ బత్తిని లింగయ్య, వంగాల అశోక్ కాసుల వెంకన్న ఉక్కుర్తి స్వామి, భక్తిని సహదేవు కొండూరు సాయి చిన్నంశెట్టి మధు, చిలుకూరి సత్తిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, శనిగారపు పాండు, విగ్రహ దాతలు దయ్యాల ప్రవీణ్,బర్మా మధు ను కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసినారు, తదితరులు పాల్గొన్నారు. కురుమ సంఘం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేని భవనం గురించి అడిగిన వెంటనే ఏడు లక్షల 50 వేల రూపాయలు నిధులు కేటాయించినారు, అందులో ఫర్నిచర్ కోసం లక్ష రూపాయలు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇస్తానని మాట ఇచ్చినారు, వారికి కురుమ సంఘం కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# ఇంటర్ ఫలితాల్లో తొర్రూరు విద్యార్థి గడల రాంచరణ్ కు రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు




**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక ఏప్రిల్ 13 (మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్ష ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంకు చెందిన గడల రామ్ చరణ్ బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రామ్ చరణ్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో బైపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బైపీసీ విభాగంలో నాలుగవ ర్యాంకు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో గడల రామ్ చరణ్ 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఇంటర్ ఫలితాల్లో హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎం అంజలి అనే విద్యార్థిని 994 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే జి కీర్తన అనే విద్యార్థిని 991 మార్కులు సాధించింది. ఇంటర్ పదవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఏ శ్రావణి అనే విద్యార్థిని 466 మార్కులు, వి తిరుపతి అనే విద్యార్థి 465 మార్కులు, ఈ తరుణ్ అనే విద్యార్థి 461 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ప్రతిభ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కెఎల్ఎన్ ఆచార్య, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభ కళాశాల ప్రత్యేకతను మరోసారి విద్యాలోకానికి చాటిచెప్పిన తమ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# ఎడిటోరియల్

## పాపం పాకిస్థాన్.. మరింత సంక్షోభంలో చిక్కుకుపోతుందా..?

పాకిస్థాన్ ప్రస్తుత పరిస్థితి 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' అన్నట్లుగా తయారైంది. ఒకవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు.. అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవ్వడంతో అత్యంత నష్టపోయే దేశం ఏదైనా ఉందంటే అది పాకిస్థానే అని చెప్పాలి. విశ్లేషకులు హెచ్చరిస్తున్నట్లుగా పాక్ ప్రాణసంకటంలో పడటానికి గల ప్రధాన కారణాల గురించి తెలుసుకుంటే..

### పాక్ కొంప మునిగినట్లేనా?

అసలే అదొక రోగ్ నేషన్.. శాంతిని కాపాడడం వారికి చాతకాని పని అమెరికా, ఇరాన్ అక్కడ శాంతి చర్చలు అన్నప్పుడే దేశం మొత్తం సందేహించింది. అనుకున్నది అనుకున్నట్లుగానే జరిగింది. అమెరికా-ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా జరిగిన శాంతి చర్చలు ఎలాంటి ఫలితం ఇవ్వకుండానే ముగిశాయి. ఇది కేవలం ఆ రెండు దేశాల సమస్య మాత్రమే కాదు.., మధ్యలో ఉన్న పాకిస్థాన్‌కు ఒక పెద్ద తలనొప్పిగా మారింది. అడకత్తెరలో పోకచెక్కగా మారింది పాక్ పరిస్థితి. పశ్చిమ సరిహద్దులో ఇరాన్, ఉత్తర సరిహద్దులో ఆఫ్ఘనిస్తాన్‌తో ఇప్పటికే ఉద్రిక్తతలు ఉన్న తరుణంలో.. ఈ వైఫల్యం పాక్‌ను రణక్షేత్రం వైపు నెట్టేస్తోంది. విశ్లేషకులు చెబుతున్నట్లుగా పాక్ ప్రధానంగా మూడు సవాళ్లు ఎదుర్కోబోతోందట..

### అమెరికా ఎయిర్‌బేస్‌ల డిమాండ్

అమెరికా తన దాడులను తీవ్రం చేయాలనుకుంటే పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను వాడేందుకు అనుమతి అడిగే అవకాశం ఉంది. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఎదురయ్యాయి. ఒకవేళ పాక్ అనుమతిస్తే.. ఇరాన్ తన క్షిపణులను నేరుగా పాకిస్థాన్ వైపు మళ్లిస్తుంది. ఒకవేళ అనుమతి నిరాకరిస్తే.. అమెరికా ఇచ్చే ఆర్థిక సాయం, ఐఎంఎఫ్ రుణాలు ఆగిపోయి పాక్ ఆర్థికంగా కుప్పకూలిపోతుంది.

### సౌదీ ఒప్పందంతో 'యుద్ధం' తప్పదా?

సౌదీ అరేబియాతో పాకిస్థాన్‌కు బలమైన రక్షణ ఒప్పందాలు ఉన్నాయి. ఒకవేళ ఇరాన్-సౌదీ మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడితే, ఒప్పందం ప్రకారం పాక్ తన సైన్యాన్ని పంపాల్సి ఉంటుంది. ఇది జరిగితే ఇరాన్ లాంటి శక్తివంతమైన పొరుగు దేశాన్ని శాశ్వతంగా శత్రువుగా మార్చుకోవాల్సి వస్తుంది. పక్కనే ఉన్న ఇరాన్‌ను ఎదిరించడం పాక్ భద్రతకు ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

### మూడు వైపులా ముప్పు!

పాకిస్థాన్‌కు ఇది అత్యంత క్లిష్ట సమయం. అటు ఇండియా సరిహద్దు, ఇటు ఆఫ్ఘన్ సరిహద్దు ఇప్పటికే అస్థిరంగా ఉన్నాయి. ఇప్పుడు ఇరాన్ సరిహద్దు కూడా రగిలిపోతే, దేశం మొత్తం ఒక రక్షణ కవచం లేని కోటలా మారిపోతుంది. ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్లు కూడా పాక్‌కు వ్యతిరేకంగా మారుతున్న తరుణంలో, ఇరాన్ కూడా తోడైతే పాక్ సైన్యం దేనిని తట్టుకోగలదు అనేది పెద్ద ప్రశ్న.

ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్థాన్ 'న్యూట్రల్' గా ఉండాలని కోరుకుంటున్నప్పటికీ, అగ్రరాజ్యాల ఒత్తిడి మధ్య అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ఇరాన్ వేస్తున్న 10 షరతులకు అమెరికా అంగీకరించకపోవడం, ట్రంప్ హెచ్చరికలు అన్నీ కలిసి పాకిస్థాన్‌ను ఊబిలోకి లాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే, చర్చల వైఫల్యం పాక్ పతనాన్ని వేగవంతం చేసేలా కనిపిస్తోంది.

# పిల్లలు టూత్‌పేస్ట్ మింగేస్తున్నారా!



మీ పిల్లలు బ్రష్ చేసేటప్పుడు పేస్ట్‌ను మింగేస్తున్నారా? అయితే ఇది మీకు చేదు వార్తే.. మనం మామూలుగా తీసుకునే ఈ చిన్న విషయం, మీ పిల్లల మేధోశక్తిని తగ్గించడమే కాకుండా.. వారి ఎముకలను కూడా బలహీనపరుస్తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలకు బ్రష్ చేయించడం అనేది తల్లులకు ఒక పెద్ద యుద్ధం లాంటిదే. రంగురంగుల ప్యాకింగ్‌లు, తీపి రుచులతో వచ్చే టూత్‌పేస్ట్‌లను చూసి పిల్లలు వాటిని మింగేయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఏదో ఒకసారి పొరపాటున మింగితే పర్వాలేదు కానీ ఇది అలవాటుగా మారితే మాత్రం వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. టూత్‌పేస్ట్‌లలో దంతాల రక్షణ కోసం వాడే ఫ్లోరైడ్, పరిమితికి మించితే విషతుల్యంగా మారుతుంది. దీర్ఘకాలం పాటు పేస్ట్‌ను మింగే అలవాటు ఉన్న పిల్లల్లో ఈ ఫ్లోరైడ్ ఎముకల్లోనూ శరీరంలోని ఇతర అవయవాల్లోనూ పేరుకుపోతుంది. దీనివల్ల రెండు ప్రధాన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. స్కెలిటల్ ఫ్లోరోసిస్: ఇది మరింత ప్రమాదకరమైనది. ఎముకలు పెళుసుగా మారి, చిన్న దెబ్బలకే విరిగిపోయే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో కీళ్ల నొప్పులకు ఇది దారితీస్తుంది. ఇటీవలి పరిశోధనల్లో తేలిన మరో షాకింగ్ విషయం ఏమిటంటే.. శరీరంలో ఫ్లోరైడ్ స్థాయిలు అధికమైతే పిల్లల మేధోశక్తి తగ్గే అవకాశం ఉంది. మెదడు ఎదుగుదలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు బ్రష్ చేసేటప్పుడు పేస్ట్ పరిమాణం విషయంలో తల్లిదండ్రులు ఈ నియమాలు తప్పక పాటించాలి.. 3 ఏళ్లలోపు పిల్లలకు: కేవలం ఒక బియ్యపు గింజంత పరిమాణం మాత్రమే. 3 నుండి 6 ఏళ్ల పిల్లలకు: ఒక బఠాణీ గింజంత మాత్రమే వాడాలి. మౌత్ ఫ్రెష్‌నర్లు: అత్యవసరమైతే తప్ప చిన్న పిల్లలకు మౌత్ వాష్‌లు లేదా ఫ్రెష్‌నర్లు వాడకపోవడమే మంచిది. ఫ్లోరైడ్ రహిత పేస్టు: చిన్న పిల్లలకు ప్రారంభంలో ఫ్లోరైడ్ ఫ్రీ టూత్‌పేస్ట్‌లను అలవాటు చేయడం ఉత్తమం. పర్యవేక్షణ: పిల్లలు బ్రష్ చేస్తున్నంత సేపు వారిపై నిఘా ఉంచాలి. పేస్ట్‌ను ఉమ్మివేయడం వారికి నేర్పించాలి. తియ్యని రుచులకు దూరంగా: మరీ ఎక్కువ తీపి లేదా ఫ్రూట్ ఫ్లేవర్స్ ఉన్న పేస్ట్‌ల కంటే తక్కువ రుచి ఉన్న వాటిని ఎంచుకుంటే వారు తినడానికి ఇష్టపడరు. కూర్చుని కాకుండా: పిల్లలకు బ్రష్ చేయించేటప్పుడు వారి తల కొంచెం ముందుకు వంగి ఉండేలా చూస్తే పేస్ట్ లోపలికి వెళ్లే అవకాశం తగ్గుతుంది. పిల్లల చిరునవ్వు ఎంత ముఖ్యమో, వారి ఆరోగ్యం అంతకంటే ముఖ్యం. పేస్ట్ రుచిగా ఉందని వారు తింటుంటే ముచ్చటపడకుండా, దానివల్ల కలిగే అనర్థాలను గుర్తించి జాగ్రత్తపడండి.

# మిగిలిపోయిన సబ్బులతో ఇన్ని ఉపయోగాలా.?




మిగిలిపోయిన సబ్బు ముక్కలను పడేయాల్సిన అవసరం లేదు. పేపర్ సోప్‌ల తయారీ నుంచి తాళాలు, జిప్‌లను ఈజీ చేయడం వరకు, బట్టల వాసన పోగొట్టడం నుంచి షూలను శుభ్రం చేయడం వరకు అనేక గృహోపయోగాలకు వీటిని సమర్థవంతంగా వినియోగించవచ్చు. ఈ చిట్కాలతో వ్యర్థాలను తగ్గించి, ఇంటి పనులను సులభతరం చేసుకోండి. సాధారణంగా మనం పడేసే చిన్న చిన్న సబ్బు ముక్కలతో ఇంట్లోనే ఎన్నో రకాల ప్రయోజనాలు పొందవచ్చు. ఆ పది అద్భుతమైన చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. 1. పేపర్ సోప్ తయారీ:సబ్బు ముక్కలను తురిమి, నీటితో కరిగించి పేస్ట్‌లా చేయాలి. దీనిని ఒక పేపర్‌కు రెండు వైపులా పూసి ఆరబెడితే, ప్రయాణాల్లో వాడుకోవడానికి వీలుగా ఉండే 'పేపర్ సోప్' సిద్ధమవుతుంది. 2. క్లీనింగ్ బ్యాగ్:మిగిలిన సబ్బు ముక్కలను నెట్టెడ్ బ్యాగ్‌లో లేదా పాత సాక్స్‌లో వేసి బేసిన్ దగ్గర ఉంచితే, చేతులు కడుక్కోవడానికి లేదా సింక్ శుభ్రం చేయడానికి చాలా సౌకర్యంగా ఉంటుంది. 3. తాళాలు సులువుగా తిరగడానికి:పాత తాళాలు బిగుతుగా ఉంటే, తాళం చెవికి రెండు వైపులా సబ్బును రుద్ది వాడండి. దీనివల్ల తాళం సులభంగా తెరుచుకుంటుంది. 4. తలుపుల శబ్దాల నివారణ: తలుపులు తీసేటప్పుడు వచ్చే కిర్రుమనే శబ్దాలను ఆపడానికి కీళ్ల వద్ద సబ్బును రుద్దాలి. ఇది నూనె కంటే మెరుగ్గా పనిచేస్తుంది. కింద పడి మురికి అవ్వదు. 5. బీరువాలో సువాసన: బట్టల బీరువాలో మంచి వాసన కోసం సబ్బు ముక్కను టిష్యూ పేపర్‌లో చుట్టి ఉంచండి. ఇది దుర్వాసనను పోగొట్టి బట్టలు తాజాగా ఉండేలా చేస్తుంది.

6. కుట్టుపనిలో సాయం: జీన్స్ వంటి దళసరి బట్టలు కుట్టేటప్పుడు సూది సులభంగా దిగదు. అప్పుడు సూదిని సబ్బులో రెండు మూడు సార్లు గుచ్చి తీస్తే, అది బట్టలోకి సులువుగా వెళ్తుంది. 7. సూట్‌కేసుల సంరక్షణ: చలికాలపు బట్టలు లేదా ఎక్కువ కాలం నిల్వ ఉంచే సూట్‌కేసుల్లో సబ్బు ముక్కలను

ఉంచడం వల్ల బట్టలు మంచి సువాసనతో ఉంటాయి. 8. జిప్పులు ఫ్రీగా రావడానికి:హ్యాండ్‌బ్యాగులు లేదా జాకెట్ల జిప్పులు ఆగిపోతే, వాటిపై సబ్బును రుద్దండి. అది లూబ్రికెంట్‌లా పనిచేసి జిప్పు సులభంగా కదిలేలా చేస్తుంది. 9. షూల దుర్వాసన దూరం: షూల నుంచి వచ్చే చెడు వాసనను పోగొట్టడానికి, చిన్న సబ్బు ముక్కను పల్చటి క్లాత్‌లో చుట్టి రాత్రంతా షూ లోపల ఉంచితే ఉదయానికి మంచి వాసన వస్తుంది. 10. గార్డెనింగ్ చిట్కా: మొక్కల పని చేసేటప్పుడు గోళ్ళల్లో మట్టి చేరకుండా ఉండాలంటే, ముందుగా గోళ్ళతో సబ్బును గీకాలి. అలాగే ఒక సాక్స్‌లో సబ్బు ముక్కలు వేసి గార్డెన్‌లో వేలాడదీస్తే పని పూర్తయ్యాక చేతులు కడుక్కోవడానికి వీలుగా ఉంటుంది. ఇలా వ్యర్థంగా పారేసే సబ్బు ముక్కలను తెలివిగా వాడటం వల్ల డబ్బు ఆదా అవ్వడమే కాకుండా పనులు కూడా సులభమవుతాయి.

# కిచెన్ టవల్స్ జిడ్డు వదలట్లేదా




వంటగదిలో మనం వాడే బట్టలు నూనె జిడ్డు, మసాలా మరకలతో త్వరగా పాడైపోతుంటాయి. ఎంత ఉతికినా ఆ జిడ్డు వదలక చిరాకు తెప్పిస్తుంటాయి. ఇంది ప్రతి ఇంట్లో మహిళలు ఫేస్ చేసే పెద్ద సమస్యా.. కానీ ఇకపై మీరు ఈ మురకలను తొలగించేందుకు కష్టపడాల్సిన అవసరం లేదు. మేం చెప్పబోయే ఈ సింపుల్ చిట్కాలను పాటించి మీ వంటింటి బట్టలను మళ్ళీ కొత్తవాటిలా మెరిపించవచ్చో. మన వంటగదిలో ఉపయోగించే ముఖ్యమైన వస్తువుల్లో కిచెన్ టవాల్స్ కూడా ఒకటి. చేతులు తుడుచుకోవడం నుండి వేడి పాత్రలను పట్టుకోవడం వరకు ప్రతిదానిలో ఇవి ఉండాల్సిందే. ఇవి లేకపోతే అసలు కిచెన్‌లో పనే గడవదు. అయితే వీటిని ఎక్కువగా వాడడం వల్ల కొన్ని సార్లు మురికిగా మారుతాయి. వాటి నుంచి దుర్వాసన కూడా వస్తుంది. కొన్నిసార్లు, సబ్బుతో ఉతికిన తర్వాత కూడా, మరకలు గానీ, జిగురు గానీ పూర్తిగా పోవు. కానీ ఇక నుంచి మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. కొన్ని సులభమైన ఇంటి చిట్కాలతో, మీరు వాటిని శుభ్రంగా, తాజాగా, మళ్లీ కొత్త వాటిలాగా మార్చుకోవచ్చు. వేడి నీరు, డిష్ వాష్ లిక్విడ్: నూనె జిడ్డును వదిలించడంలో వేడి నీరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకోసం ఒక బకెట్‌లో బాగా మరిగించిన వేడి నీటిని తీసుకోండి. అందులో కొంచెం డిష్ వాష్ లిక్విడ్ కలపండి. ఈ నీటిలో జిడ్డు పట్టిన బట్టలను 2-3 గంటల పాటు నానబెట్టండి. డిష్ వాష్ జెల్ నూనెను త్వరగా కరిగిస్తుంది, ఆ తర్వాత మామూలుగా ఉతికేస్తే జిడ్డు మాయమవుతుంది.

తెల్ల వెనిగర్ : వెనిగర్‌తో కూడా మీరు కిచెన్ టవాల్స్‌ను త్వరగా శుభ్రం చేయవచ్చు. వెనిగర్ కేవలం మరకలనే కాకుండా, బట్టల నుండి వచ్చే చెడు వాసనను కూడా పోగొడుతుంది. ఇందుకోసం అర కప్పు వెనిగర్‌ను నీళ్లలో కలపండి. అందులో కిచెన్ టవల్స్‌ను కాసేపు నానబెట్టండి. తర్వాత పిండి ఆరేయండి. వెనిగర్‌లోని యాసిడ్ గుణాలు మొండి జిడ్డు పొరను వదులుగా చేస్తాయి, దీనివల్ల బట్టలు తళతళలాడుతాయి. బేకింగ్ సోడా: పాతబడిన, మొండి మరకలకు బేకింగ్ సోడా ఒక చక్కని పరిష్కారం. బేకింగ్ సోడాతో కిచెన్ టవాల్స్‌ను క్లీన్ చేసేందుకు. గోరువెచ్చని నీటిలో రెండు చెంచాల బేకింగ్ సోడా వేసి కలపండి. ఈ నీటిలో కిచెన్ టవాల్స్‌ను నానబెట్టండి. కాసేపటి తర్వాత వాటిని మంచినీటిలో పిండి ఆరేయండి. ఇలా చేయడం వల్ల మరకలు పోవడమే కాకుండా, బట్టల్లో ఉండే బ్యాక్టీరియా కూడా నశిస్తుంది. నిమ్మరసం: నిమ్మరసం సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది మీ టవాల్స్‌పై ఉన్న జిడ్డును త్వరగా పోగొడుతుంది. ఇందుకోసం ఎక్కువగా జిడ్డు ఉన్న చోట నేరుగా నిమ్మరసాన్ని రుద్దండి. లేదా నీళ్లలో నిమ్మరసం వేసి ఆ నీటిలో బట్టలను వేసి కాసేపు మరిగించండి. తర్వాత దాన్ని మంచినీటిలో పిండి ఆరేయండి. ఇలా చేయడం వల్ల నూనె వల్ల ఏర్పడిన పసుపు రంగు మరకలు పోయి, బట్టలు మంచి సువాసన వస్తాయి. కిచెన్ టవల్స్ మరీ ఎక్కువగా మురికి అయ్యే వరకు ఆగకుండా, రెండు రోజులకు ఒకసారి పైన చెప్పిన పద్ధతుల్లో శుభ్రం చేసుకుంటే అవి ఎప్పుడూ తాజాగా ఉంటాయి.



వైష్ణవి చైతన్య టైమ్‌లెస్ ఎత్నిక్ లుక్‌లో గాంభీర్యాన్ని పునర్నిర్వచించింది

# దిశా పటానీ అందాలకు సోషల్ మీడియాలో క్రేజ్.. ఫ్యాన్స్ ఫిదా



బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ తన గ్లామరస్ లుక్స్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తెలుగులో 'లోఫర్' సినిమాతో ఎంట్రీ ఇచ్చి, రీసెంట్‌గా 'కల్కి 2898 ఏడీ'లో ప్రభాస్ సరసన మెరిసిన ఈ భామ, అటు సినిమాలతోనూ ఇటు హాట్ ఫోటోషూట్‌లతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా దిశా పోస్ట్ చేసిన మైండ్ బ్లాక్ అయ్యే పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. ఆమె అందచందాలకు నెటిజన్లు ఫిదా అవుతూ లైకులు, కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం ..

**టాలీవుడ్ ఎంట్రీ నుండి పాన్ ఇండియా స్టార్ వరకు :**

వరుణ్ తేజ్ నటించిన 'లోఫర్' సినిమాతో దిశా పటానీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన క్యూట్ అండ్ హాట్ లుక్స్‌తో కుర్రాళ్ల మనసు దోచుకుంది. ఆ తర్వాత బాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఇక పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ సరసన 'కల్కి 2898 ఏడీ'లో నటించి మరోసారి టాలీవుడ్ వెండితెరపై మెరిసింది.ఇక సూర్య కంగువ మూవీ లో నటించి మెప్పించింది.ఇక గ్లోబల్ లెవల్ ప్రాజెక్టుల్లో భాగమవుతూ తన క్రేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తోంది.

**సోషల్ మీడియాలో గ్లామర్ విందు:**

దిశా పటానీకి సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఎప్పటికప్పుడు తన ఫిట్‌నెస్ వీడియోలను, గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోల్లో మెరిసే డ్రెస్ వేసుకుని, తన ఎద అందాలతో కుర్రాళ్లకు మెంటలెక్కించేలా స్టిల్స్ ఇచ్చింది. ఈ ఫోటోలు చూసిన వారెవరైనా దిశా అందానికి దాసోహం అనాల్సిందే. నెట్టింట మంటలు పుట్టించడంలో ఈమె రూటే సెపరేట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

**బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్.. స్పెషల్ షోలతో బిజీ:**


కేవలం సినిమాలే కాకుండా, దిశా పటానీ టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ కోట్లు గడిస్తోంది. ఫిట్‌నెస్ ఫ్రీక్ కావడంతో స్పోర్ట్స్ వేర్ మరియు ఫ్యాషన్ బ్రాండ్ల ప్రకటనల్లో ఈమెకు డిమాండ్ ఎక్కువగా ఉంది. అలాగే పలు స్పెషల్ షోలు, ఈవెంట్లలో తన డాన్స్ పర్ఫార్మెన్స్‌తో స్టేజ్‌పై నిప్పులు చెరుగుతుంది. ఇక బాలీవుడ్ టాప్ హీరోల సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ షోతో తన పాపులారిటీ తగ్గకుండా జాగ్రత్త పడుతోంది. మొత్తానికి దిశా పటానీ అటు వెండితెరపై, ఇటు సోషల్ మీడియాలోనూ తన హవా కొనసాగిస్తోంది. నటనతో పాటు తన పర్ఫెక్ట్ ఫిజిక్‌తో యూత్ ఐకాన్‌గా మారింది. ప్రస్తుతం చేతిలో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్న ఈ భామ, రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఇక ఏదేమైనా దిశా పటానీ అప్‌డేట్ వచ్చిందంటే చాలు, నెటిజన్లు ఆ ఫోటోలపై ఒక లుక్కేయకుండా ఉండలేరు. ఈ బాలీవుడ్ భామ అందాలకు ఫిదా అవ్వని వారుండరంటే అతిశయోక్తి కాదు!

# పల్లె బాట పట్టిన యంగ్ స్టార్స్!



ఓవైపు తెలుగు సినిమా పాన్ ఇండియాలో సంచలనం సృష్టిస్తుంటే మరికొంత మంది నవతరం మేకర్స్ గ్రామీణ నేపథ్యంగల సినిమాల ట్రెండ్ ను అంతకంతకు పెంచుతున్నారు. ఒకప్పుడు పల్లెటూరి కథలంటే కేవలం సెంటిమెంట్‌కే పరిమితం అనుకునేవారు. కానీ ఇప్పుడు అవే కథలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి ఘనవిజయం సాధించడం ఈ మార్పుకు నిదర్శనం. అంతకు ముందు రిలీజ్ అయిన బలగం గొప్ప చిత్రంగా నిలిచిన సంగతి తెలిసిందే. నేటి యువ తరం హీరోలు , దర్శకులు విదేశీ లోకేషన్ల కంటే పచ్చని పల్లెటూరి పొలాలనే తమ కథా వేదికలుగా ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే మాస్ మహారాజా రవితేజ తమ్ముడి కుమారుడు మాధవ్ భూపతిరాజు తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమయ్యారు. మాధవ్ నటిస్తోన్న మారెమ్మ చిత్రం తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతోంది. పూర్తి స్థాయి రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. కొత్త హీరోలు తమను తాము నిరూపించుకోవడానికి ఇమేజ్ చట్రంలో ఇరుక్కోకుండా ఇలాంటి సహజసిద్ధమైన పాత్రలను ఎంచుకోవడం సానుకూల పరిణామం. మరోవైపు బలగం సినిమాతో పల్లెటూరి ఎమోషన్స్‌ను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన దర్శకుడు వేణు ఎల్దండి తదుపరి చిత్రం ఎల్లమ్మ-పై దృష్టి సారించాడు. దేవి శ్రీ ప్రసాద్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమా కూడా గ్రామీణ సంస్కృతి , ఆచారాల చుట్టూ తిరిగే కథతో వస్తోంది. -బలగం అందించిన స్ఫూర్తితో వేణు ఈసారి మరింత లోతైన భావోద్వేగాలను, పల్లెటూరి జీవన విధానాన్ని వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ఈ చిత్రానికి అదనపు బలాన్ని ఇవ్వనుంది.యువ హీరో కిరణ్ అబ్బవరం సైతం తన పంథాను మార్చి గ్రామీణ కథల వైపు మొగ్గు చూపుతున్నాడు. ఆయన నటిస్తూ నిర్మిస్తోన్న చిత్రం తిమ్మరాజుపల్లి అనే చిత్రం ఏప్రిల్ 17న విడుదలవుతుంది. ఈ సినిమా పూర్తిగా రూరల్ సెటప్‌లో సాగే సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఉండబోతోంది. కిరణ్ అబ్బవరం గత చిత్రాల్లో పల్లెటూరి అబ్బాయిగా మెప్పించి నప్పటికీ ఈ చిత్రం ఆయన కెరీర్‌లో విభిన్నమైన మలుపు కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పల్లెల్లో ఉండే రాజకీయాలు , సామాజిక అంశాలను ఇందులో స్పృశించినట్లు తెలుస్తోంది.

గ్రామీణ చిత్రాలకు ఆదరణ పెరగడానికి ప్రధాన కారణం అందులో ఉండే సహజత్వం. నగర జీవితంలోని యాంత్రికతకు దూరంగా, స్వచ్ఛమైన అనుబంధాలు, పల్లెటూరి చిలిపి పనులు ,మట్టి మనుషుల కథలు ప్రేక్షకులకు త్వరగా కనెక్ట్ అవుతున్నాయి. బలగం, కేర్ ఆఫ్ కంచరపాలెం వంటి చిన్న చిత్రాలు పెద్ద విజయాలు సాధించడం చూసాక యంగ్ స్టార్స్ కూడా తమ కంఫర్ట్ జోన్ దాటి మరీ పల్లెటూరి వాతావరణంలోకి వెళ్తున్నారు. ఇది కంటెంట్ పరంగానే కాకుండా బడ్జెట్ పరంగా కూడా నిర్మాతలకు గిట్టుబాటు అయ్యే అంశం.ఆ రకంగా పల్లెటూరి కథల ట్రెండ్ టాలీవుడ్‌లో సరికొత్త ఊపిరి పోస్తోంది. భారీ గ్రాఫిక్స్ కంటే బలమైన కథలు, మట్టి వాసన ఉన్న పాత్రలే సినిమాను గట్టెక్కి స్తాయని యంగ్ స్టార్స్ నిరూపిస్తున్నారు. మాధవ్, వేణు, కిరణ్ అబ్బవరం వంటి వారు తీసుకొస్తున్న ఈ రూరల్ డ్రామాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో చూడాలి. ఏదేమైనా? తెలుగు సినిమా మళ్లీ రూట్స్ వెతుక్కుంటూ గ్రామాల వైపు వెళ్లడం శుభపరిణామంగా చెప్పొచ్చు.



త్రిధా చౌదరి నీలి రంగులో చక్కదనాన్ని పునర్నిర్వచించింది

Printed, Published and Owned by VENKATESHWARLU VUPPALA, Printed at KRK Printers #2-3-703, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana- 500013, Published at # 502, Kubera Towers, Narayanaguda, Hyderabad, Telangana -500029, Editor : VENKATESHWARLU VUPPALA, RNI NO: TELTEL/2021/81802, CELL NO: 8125551235, newsindiatelugudaily@gmail.com